## రాష్ట్రస్థాయిలో రమణక్కపేట విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలోని రమణక్కపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల్లో కూడా రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను కనబరిచారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివిఎస్.రామకృష్ణ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు పిఠాపురంలో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి కృష్ణా జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన రమణక్కపేట విద్యార్థులు రెండో స్థానంలో విజయం సాధించారన్నారు. వీరికి తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు మాస్టర్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, సహచర ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయికి ఎంపికవ్వాలని ఆకాంక్షించారు.

# ఇక సమరమే..!

**ముగిసిన పట్టభద్రుల ఎంఎల్‌సి నామినేషన్ల విత్‌డ్రా పర్వం - ఆఖరి రోజు 8 నామినేషన్లు ఉపసంహరణ**

**ఎన్నికల బరిలో 35 మంది అభ్యర్థులు - పిడిఎఫ్, టిడిపి అభ్యర్థుల మధ్య గట్టి పోటీ**

**పట్టభద్రుల ఓటర్ల ఫోన్ నెంబర్లన్నీ అధికార పార్టీ అభ్యర్థి చేతిలోకి - ఎన్నికల నిబంధనల ప్రకారం ఫోన్ నెంబర్లు ఇవ్వొచ్చా?**

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల ప్రచార సమరం ఊపందుకోనుంది. ఫిబ్రవరి మూడో తేదీన ప్రారంభమైన నామినేషన్ల పర్వం గురువారం విత్‌డ్రాల పర్వంతో ముగిసింది. మొత్తం 54 మంది నామినేషన్లు దాఖలు చేయగా 11 నామినేషన్లు పరిశీలనలో తిరస్కరణకు గురయ్యాయి. ఇక మిగిలిన 43 నామినేషన్లలో విత్‌డ్రాకు ఆఖరిరోజైన గురువారం ఎనిమిది మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో ఎన్నికల బరిలో 35 మంది అభ్యర్థులు మిగిలారు. పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా లెక్క తేలిపోవడంతో ఇక నుంచి ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకోనుంది. నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల్లో గురువారం ఎనిమిది మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, 35 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారికంగా ప్రకటించారు. ఈ నెల 27న పోలింగ్ జరగనుంది. అందుకు సంబంధించి అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 3,14,984 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఉమ్మడి పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాల్లో మొత్తం 113 మండలాల్లో ఈ ఎన్నికలు జరగనుండగా ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు 440 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం పురుష ఓటర్లు 1,83,347 మంది ఉండగా, మహిళా ఓటర్లు 1,31,618 మంది, ట్రాన్స్‌జెండర్ ఓటర్లు 19 మంది ఉన్నారు.

### ఓటర్ల ఫోన్ నెంబర్లు అధికార పార్టీ అభ్యర్థి చేతిలోకి

ఈ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి డి.వి.రాఘవులు, టిడిపి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నువ్వానేనా అన్నట్లు పోటీ పడుతున్నారు. అధికార పార్టీ అభ్యర్థి రాజశేఖరం గెలుపు కోసం కూటమికి చెందిన మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంపీలతోపాటు కూటమి పార్టీలైన జనసేన, బిజెపి నేతలు పని చేస్తున్నారు. ఉద్యోగ, కార్మికులతోపాటు పలు ప్రజాసంఘాలు, పట్టభద్రులు పిడిఎఫ్ అభ్యర్థి డి.వి.రాఘవులు తరపున ప్రచారం చేస్తున్నారు. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో దాదాపు 3.14 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఓటర్లకు సంబంధించిన ఫోన్ నెంబర్లు మొత్తం అధికార పార్టీ అభ్యర్థి చేతిలోకి ఎలా వచ్చాయనే ప్రశ్న అందరినీ తొలిచేస్తోంది. నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితాలో పేర్లు తప్ప ఫోన్ నెంబర్లు ఉండవు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఓటర్ల ఫోన్ నెంబర్లు ఎవరికీ ఇవ్వకూడదని అధికారులు చెబుతున్నారు. మరి ఫోన్ నెంబర్లు అధికార పార్టీ నాయకుల చేతుల్లోకి ఎలా వెళ్లాయో అధికారులు, ఎన్నికల సంఘం చెప్పాల్సి ఉంది. ఫోన్ నెంబర్లు తీసుకున్న అధికార పార్టీ అభ్యర్థి తన వాయిస్ సందేశాలను ఓటర్లకు పంపిస్తూ తనకు ఓటేయాలని కోరుతున్నారు. ఓటర్ల ఫోన్ నెంబర్లు అభ్యర్థులకు ఇవ్వొచ్చు అనే నిబంధన ఉంటే బరిలో నిలిచిన మిగిలిన అభ్యర్థులందరికీ ఓటర్ల ఫోన్ నెంబర్లు ఇవ్వాల్సి ఉంటుంది. అలాకాకుండా అధికార పార్టీ అభ్యర్థికి మాత్రమే ఓటర్ల ఫోన్ నెంబర్లు వెళ్లడం సర్వత్రా చర్చనీయాంశమైంది. దీనిపై అధికారులు సమాధానం చెప్పాలనే డిమాండ్ పెద్దఎత్తున విన్పిస్తోంది. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు సైతం ఈ ఫోన్ నెంబర్లను ఉపయోగించుకునే పరిస్థితి ఉంది. ఓటర్ల ఫోన్ నెంబర్లు అధికార పార్టీ అభ్యర్థికి వెళ్లడంపై ఎన్నికల అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**పోటీలో ఉన్న అభ్యర్థులు వీరే**

1. పేరాబత్తుల రాజశేఖరం (తెలుగుదేశం)
2. కాట్రు నాగబాబు (తెలుగు నవగర్జన)
3. షేక్ హుస్సేన్ (రిఫార్మ్ పార్టీ ఆఫ్ ఇండియా)
4. కట్టా వేణుగోపాలకృష్ణ (స్వతంత్ర అభ్యర్థి)
5. కాండ్రేగుల నరసింహం (స్వతంత్ర అభ్యర్థి)
6. కాళ్లూరి కృష్ణమోహన్ (స్వతంత్ర అభ్యర్థి)
7. కుక్కల గోవిందరాజు (స్వతంత్ర అభ్యర్థి)
8. కునుకు హేమాకుమారి (స్వతంత్ర అభ్యర్థి)
9. కైలా లావణ్య (స్వతంత్ర అభ్యర్థి)
10. గౌతంబాబు కొల్లు (స్వతంత్ర అభ్యర్థి)
11. చిక్కాల దుర్గారావు (స్వతంత్ర అభ్యర్థి)
12. తాళ్లూరి రమేష్ (స్వతంత్ర అభ్యర్థి)
13. దత్తాత్రేయ నోరి (స్వతంత్ర అభ్యర్థి)
14. దిడ్ల వీర రాఘవులు (డి.వి.రాఘవులు) (పిడిఎఫ్ అభ్యర్థి)
15. దొరబాబు యాళ్ల (స్వతంత్ర అభ్యర్థి)
16. నీతిపూడి సత్యనారాయణ (స్వతంత్ర అభ్యర్థి)
17. పినిపే నాగభూషణవర్మ (స్వతంత్ర అభ్యర్థి)
18. పిప్పళ్ల సుప్రజ (స్వతంత్ర అభ్యర్థి)
19. పేపకాయల రాజేంద్ర (శుభ) (స్వతంత్ర అభ్యర్థి)
20. బొడ్డు శ్రీనివాసరావు (స్వతంత్ర అభ్యర్థి)
21. బొమ్మనబోయిన విఎస్ఆర్ మూర్తి (స్వతంత్ర అభ్యర్థి)
22. బొమ్మిడి సన్నిరాజ్ (స్వతంత్ర అభ్యర్థి)
23. బండారు రామ్మోహన్‌రావు (స్వతంత్ర అభ్యర్థి)
24. భీమేశ్వరరావు చిక్కా (స్వతంత్ర అభ్యర్థి)
25. మాకే దేవిప్రసాద్ (స్వతంత్ర అభ్యర్థి)
26. మెర్ల శాస్త్రులు (స్వతంత్ర అభ్యర్థి)
27. మోకన అంబేద్కర్ (స్వతంత్ర అభ్యర్థి)
28. రాజపూడి (స్వతంత్ర అభ్యర్థి)
29. జెటి రామారావు (స్వతంత్ర అభ్యర్థి)
30. రేవులగడ్డ ముఖేష్‌బాబు (స్వతంత్ర అభ్యర్థి)
31. వానపల్లి శివగణేష్ (స్వతంత్ర అభ్యర్థి)
32. ఎం.శ్రీనివాసరావు (స్వతంత్ర అభ్యర్థి)
33. శ్రీనివాస్ విష్ణువఝల (స్వతంత్ర అభ్యర్థి)
34. జివి.సుందర్ (స్వతంత్ర అభ్యర్థి)
35. హాసన్ షరీఫ్ (స్వతంత్ర అభ్యర్థి)

# బర్డ్‌ఫ్లూపై అసత్య ప్రచారం తగదు

**మనుషులెవరికీ బర్డ్‌ఫ్లూ సోకలేదు**

**బాదంపూడి పౌల్ట్రీలో కోళ్లకు బర్డ్ ఫ్లూ పాజిటివ్**

**కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో ఒక వ్యక్తికి బర్డ్ ఫ్లూ సోకిందని అంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని, సరైన నిర్ధారణ లేకుండా అసత్య ప్రచారాలతో ప్రజల్లో అలజడి సృష్టించొద్దని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో బర్డ్ ఫ్లూ సంబంధిత అంశాలపై జిల్లాలో తీసుకున్న చర్యలను ఆమె మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉంగుటూరు మండలం బాదంపూడిలో ఒక పౌల్ట్రీలో కోళ్లు చనిపోతున్నాయని ఫిర్యాదు అందగానే పశుసంవర్ధకశాఖ అధికారులను అప్రమత్తం చేసి మృతి చెందిన కోళ్ల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపించగా బుధవారం సాయంత్రం బర్డ్ ఫ్లూ పాజిటివ్‌గా నిర్ధారించి నివేదిక వచ్చిందన్నారు. వెంటనే ఎస్ఒపి అమలులో భాగంగా జిల్లాలోని అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి అప్రమత్తం చేశామన్నారు. ఎక్కడైనా పౌల్ట్రీ ఫారాల్లో కోళ్లు మృత్యువాత పడుతూ ఉంటే వెంటనే పశుసంవర్ధక శాఖాధికారులకు తెలియజేయాలన్నారు. 9966779943 టోల్ ఫ్రీ నెంబర్‌తో కూడిన 24/7 కమాండ్ కంట్రోల్ సెంటర్‌ని ఏర్పాటు చేశామన్నారు. బాదంపూడిలోని పౌల్ట్రీ ఫారంలో కోళ్లలో బర్డ్ ఫ్లూ నిర్ధారణైందో అక్కడి నుంచి కిలోమీటరు మేర ఇన్ఫెక్టెడ్ జోన్‌గా ప్రకటించామని, 10 కిలోమీటర్ల వరకు సర్వేలెన్స్ జోన్‌గా పరిగణిస్తున్నామని వివరించారు. ఇన్ఫెక్టెడ్ జోన్‌లోని కోళ్లఫారాల్లోని కోళ్లను పూర్తిగా కల్లింగ్ చేసి ఖననం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. కల్లింగ్ కార్యక్రమ నిర్వహణకు ఒక్కో టీమ్‌లో ఐదుగురు సభ్యులతో, 20 రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. వీరికి అవసరమైన పిపిఇ కిట్లు తదితరాలు సిద్ధం చేశామన్నారు. బర్డ్ ఫ్లూపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించేలా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించామన్నారు. 10 కిలోమీటర్ల పరిధిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఎవరికైనా వైరస్ లక్షణాలు కనిపిస్తే వారికి యాంటీవైరస్ మందులు అందించేందుకు సిద్ధం చేశామన్నారు. ఇంతవరకు దేశంలో ఎక్కడా ఏఒక్క మనిషికీ బర్డ్ ఫ్లూ సోకిన దాఖలాలు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు. బాగా ఉడకపెట్టిన గుడ్లు, మాంసంతో హాని లేదని, ఇప్పటి వరకు మనుషులకు బర్డ్ ఫ్లూ వచ్చిన దాఖలాలు లేవని అన్నారు. జిల్లాలో అటవీశాఖ అధికారులను కూడా అప్రమత్తం చేశామన్నారు. సమావేశంలో పశు సంవర్ధకశాఖ జెడి డాక్టర్ టి.గోవిందరాజు, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ సతీష్ పాల్గొన్నారు.

# బాదంపూడిలో అప్రమత్తమైన అధికారులు

**బర్డ్‌ఫ్లూ నివారణకు సత్వర చర్యలు**

బాదంపూడిలో పౌల్ట్రీ వద్ద ఆర్ఆర్ టీమ్

ప్రజాశక్తి - ఉంగుటూరు

మండలంలోని బాదంపూడిలో ఓ పౌల్ట్రీ ఫారంలో కోళ్లకు బర్డ్‌ఫ్లూ పాజిటివ్ నిర్ధారణైంది. ఈ క్రమంలో కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. గురువారం బాదంపూడిలో రాపిడ్ యాక్షన్ టీమ్ పిపిఇ కిట్లు ధరించి కోళ్లను కిల్లింగ్ చేసే ప్రక్రియను అధికారులు గురువారం సాయంత్రం నిర్వహించారు. గ్రామంలో సూపర్ శానిటేషన్ నిర్వహించారు. 20 ప్రత్యేక టీమ్‌లను నియమించారు. ప్రతి టీమ్‌లో ఒక వైద్యుడు, ఇతర సిబ్బంది ఉన్నారు. పిపిఇ సూట్లు ధరించిన సిబ్బందికి తొలుత వైద్య పరీక్షలు నిర్వహించారు. కోళ్లను కిల్లింగ్ చేసిన తర్వాత కూడా మళ్లీ పరీక్షలు నిర్వహించి ఎవరికైనా ఆరోగ్యపరమైన సమస్యలుంటే వారికి వైద్య సేవలు అందించేందుకు యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఎంపిడిఒ రాజ్‌మనోజ్ తెలిపారు. బాదంపూడి పౌల్ట్రీ ఫార్మ్ లో 80 వేల కోళ్లను కిల్లింగ్ చేయాల్సి ఉంది. 40 గోతుల్లో కోళ్లను వేసి సున్నం ముగ్గు వేసి ఖననం చేసేందుకు చర్యలు తీసుకున్నారు. గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పరీక్షలు నిర్వహిస్తున్నారు. కోళ్లకు తప్ప మనుషులకు ఎలాంటి పాజిటివ్ కేసులు నమోదు కాలేదని, మనుషులకు బర్డ్‌ఫ్లూ పాజిటివ్ వచ్చిందనే అసత్య ప్రచారం తగదని అధికారులు అంటున్నారు.

# టిడిపిలోకి మాజీ మంత్రి ఆళ్ల నాని

**చంద్రబాబు సమక్షంలో చేరిక**



మాజీ మంత్రి ఆళ్ల నానిని టిడిపిలోకి ఆహ్వానిస్తున్న చంద్రబాబు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

మాజీ మంత్రి ఆళ్ల నాని ఎట్టకేలకు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గురువారం సాయంత్రం ఆళ్ల నానికి కండువా కప్పి సిఎం చంద్రబాబు టిడిపిలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పార్థసారథి, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి, జెడ్‌పి ఛైర్మన్ భర్త ప్రసాద్ ఉన్నారు. గడిచిన సాధారణ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయం సాధించిన తర్వాత వైసిపి నాయకుడు, ఏలూరు మాజీ ఎంఎల్‌ఎ, మాజీ మంత్రి ఆళ్లనాని మౌన పాత్రకు పరిమితమయ్యారు. కొన్నిరోజుల తర్వాత అనూహ్యంగా వైసిపి జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. కొద్ది రోజుల వ్యవధిలో ఆ పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. టిడిపిలో చేరతారని పెద్దఎత్తున ప్రచారం సాగింది. దీంతో ఏలూరులోని టిడిపి నాయకులు, కార్యకర్తల నుంచి పెద్దఎత్తున ప్రతిఘటన ఎదురైంది. అధికారంలో ఉన్నప్పుడు తమను తీవ్రంగా వేధించిన ఆళ్ల నానిని ఏ విధంగా టిడిపిలో చేర్చుకుంటారంటూ తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అధికారంలో ఉనప్పుడు టిడిపి నాయకులు, కార్యకర్తలకు సంబంధించి కూలగొట్టిన ఇళ్లు, షాపుల ఫొటోలు, దెబ్బలు తిన్న నాయకుల ఫొటోలను సోషల్ మీడియాలో తీవ్రంగా ప్రచారం చేశారు. దీంతో ఆళ్ల నాని చేరిక వాయిదా పడింది. తర్వాత పోలవరం విచ్చేసిన చంద్రబాబు ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటితో ఈ విషయమై మాట్లాడి ఒప్పించారు. ఆ మర్నాడు బడేటి చంటి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఆళ్ల నాని టిడిపిలోకి రావడాన్నీ ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత మరో రెండు సార్లు చంద్రబాబును కలిసి టిడిపిలో చేరేందుకు ప్రయత్నించినప్పటికీ పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. దీంతో ఆళ్ల నాని టిడిపిలో చేరతారా లేదా అన్న విషయం హాట్ టాపిక్‌గా మారింది. ఎట్టకేలకు గురువారం చంద్రబాబు సమక్షంలో ఆయన టిడిపిలో చేరారు. ఆయనకు ఏదైనా పార్టీ పదవి ఇస్తారా, ఎంఎల్‌సి పదవి ఇస్తారా అన్న చర్చ సాగుతుంది. అదే క్రమంలో సీనియర్ రాజకీయ నాయకుడైన ఆళ్ల నాని టిడిపిలో చేరడంతో బడేటి చంటికి పోటీగా మారతారా అన్న విశ్లేషణలు సైతం రాజకీయాల్లో సాగుతున్నాయి. కొద్దికాలం ఆగితే అసలు విషయం తెలుస్తుంది.

# పిడిఎఫ్ అభ్యర్థి డి.వి.రాఘవులు విస్తృత ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి డి.వి.రాఘవులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

35 సంవత్సరాలుగా ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక, నిరుద్యోగుల సమస్యల పరిష్కారంపై పని చేస్తున్న తనకు గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు కోరారు. గురువారం ఆయన నగరంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. సిఆర్ఆర్ విద్యాసంస్థలు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, హైస్కూళ్లు, వాకర్స్ గ్రౌండ్స్, వివిధ సంఘాల పెద్దలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఐదుచోట్ల గ్రాడ్యుయేట్ ఓటర్లతో గెట్ టూ గెదర్ మీటింగ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో అభ్యర్థి రాఘవులు మాట్లాడుతూ ఉద్యోగావకాశాల కల్పన, ఉద్యోగుల పిఆర్‌సి, ఐఆర్, ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు, ఎయిడెడ్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా కృషి చేస్తానన్నారు. వీరరాఘవులుకు మద్దతుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, గుడిపాటి నరసింహారావు, వైఎస్.కనకారావు, కె.రామాంజనేయులు, పి.రవి, జి.శివకుమార్, కె.విజయలక్ష్మి, లాయర్స్ యూనియన్ నాయకులు కట్టా సత్యనారాయణ, జెవివి నాయకులు ఎస్ఎన్.రమేష్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ కచ్చితంగా అమలు చేయాలి

**ఎంఎల్‌సి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత**

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకురాలు సునీత

ప్రజాశక్తి - ఏలూరు

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని శాసనమండలి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికపై ఏలూరు కలెక్టరేట్ విసి హాలు నుంచి ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలు తదితరులతో ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత సమీక్షించారు. సమావేశంలో ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్‌పి కె.ప్రతాప్‌శివ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో 3,14,984 మంది ఓటర్లు ఉన్నారని, దానికి సంబంధించి 456 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఎన్నికలకు 70 జోన్లు ఏర్పాటు చేసి, 70 జోనల్ అధికారులను, 95 మంది రూట్ ఆఫీసర్లను నియమించినట్లు చెప్పారు. ఎంఎల్‌సి ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఎంసిసి కచ్చితంగా అమలు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించుకోవాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలన్నారు. జిల్లా, డివిజనల్‌స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు పటిష్టంగా ఉండాలన్నారు. కౌంటింగ్ ఏలూరులోనే జరుగుతుందన్నారు. పోలింగ్ అనంతరం పకడ్బందీ ఏర్పాట్లతో, పటిష్ట బందోబస్తు నడుమ బ్యాలెట్ బాక్సులను ఏలూరులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు చేర్చాలన్నారు. ఏలూరు కలెక్టర్, రిటర్నింగ్ అధికారి కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లూ చేశామన్నారు. ఇప్పటికే పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లకు మొదటి విడత పోలింగ్ శిక్షణ నిర్వహించామన్నారు. సమావేశంలో ఆయా జిల్లాల నుండి జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఏలూరు నుంచి సహాయ రిటర్నింగ్ అధికారి వి.విశ్వేశ్వరరావు, జెడ్‌పి సిఇఒ కె.సుబ్బారావు, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, పలువురు నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# సింగిల్ విండో విధానంలో ప్రచార అనుమతులు

**ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత, కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

ప్రజాశక్తి - ఏలూరు

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి తప్పకుండా పాటించాలని ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత సమక్షంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కె.వెట్రిసెల్వి కోరారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికకు సంబంధించి గురువారం ఏలూరు కలెక్టరేట్‌లో ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత సమక్షంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కె.వెట్రిసెల్వి పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల పోటీల్లో నిలిచిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. అభ్యర్థుల ప్రచారం కోసం అవసరమైన అన్ని అనుమతులను సింగిల్ విండో విధానం ద్వారా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి యంత్రాంగం చేసిన ఏర్పాట్లను, సూచనలను అభ్యర్థులకు ఆమె వివరించారు. ఎన్నికల ఉల్లంఘనలకు సంబంధించి ఏమైనా సమాచారం ఉంటే రాతపూర్వకంగా తెలియజేయవచ్చన్నారు. టివి, ఇతర సోషల్ మీడియా తదితర మాధ్యమాల్లో ప్రచారం నిమిత్తం మీడియా సర్టిఫికేషన్ మోనటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ఫిబ్రవరి 27వ తేదీ గురువారం జరిగే పోలింగ్ ప్రక్రియ అంతా సజావుగా జరిగేందుకు అభ్యర్థులందరూ సహకరించాలన్నారు. ఈ నెల 27వ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగే పోలింగ్ ప్రక్రియలో 3,14,984 మంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారన్నారు. ఇందుకోసం 456 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి 1,83,347 మంది పురుషులు, 1,31,618 మంది మహిళలు, 19 మంది ట్రాన్స్‌జండర్లు ఓటుహక్కు కలిగి ఉన్నారన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయడానికి తాము అందుబాటులో ఉంటామన్నారు. అదేవిధంగా టోల్ ఫ్రీ నెంబర్ 1950కు ఫిర్యాదులు తెలియజేయవచ్చన్నారు. ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారి, డిఆర్ఒ వి.విశ్వేశ్వరరావు, ఎంఎల్‌సి ఎన్నికల పోటీల్లో ఉన్న పలువురు అభ్యర్థులు పాల్గొన్నారు.

# రబీ ధాన్యం సేకరణకు ముందస్తు చర్యలు

**జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి**

మాట్లాడుతున్న జెసి

ప్రజాశక్తి - ఏలూరు

రాబోయే రబీ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ధాన్యం పండించే రైతుల కచ్చిత వివరాలు పూర్తి పారదర్శకంగా పంట నమోదు చేసి, ఇకెవైసి కూడా త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో 2024-25 రబీ ధాన్యం సేకరణకు ముందస్తు ప్రణాళిక అమలులో భాగంగా సంబంధిత జిల్లా అధికారులు, రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్షులతో జెసి సమీక్షించారు. ఈ సందర్భంగా ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వ్యవసాయశాఖ వారిచే నమోదు చేయబడిన ఆ పంట ఆధారంగా మాత్రమే జరుగునని, జిల్లాలో వరి సాగులో ఉన్న రైతుల పేర్లతోపాటు కౌలురైతుల పేర్లనూ కచ్చితంగా నమోదు చేయాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించేందుకు అవసరమైన గోనె సంచులను రైస్‌మిల్లర్లు ముందస్తుగానే పరిశీలించి బాగున్న సంచులను ముందుగానే జిల్లా కోఆపరేటివ్ అధికారి నిర్దేశించిన గొడౌన్లలో ఉంచేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం నాణ్యతా ప్రమాణాలపై, ప్రభుత్వం రైతులకు కల్పించే సౌకర్యాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్ వి.శ్రీలక్ష్మి, డిఎస్ఒ ఆర్ఎస్ఎస్.రాజు, డిసిఒ శ్రీనివాస్, ఆర్‌టిఒ మదాని, వివిధ శాఖల అధికారులు, రైస్‌మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతుక కెఎస్.లక్ష్మణరావును గెలిపించాలి



నూజివీడులో ప్రచారం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావును అఖండ మెజారిటీతో గెలిపించాలని సిఐటియు నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. నూజివీడులోని సెంట్‌అన్స్, సెంట్ మేరీస్, సాయి ప్రణతి, ప్రభుత్వ పాఠశాలలు, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జి.రాజు మాట్లాడుతూ కెఎస్.లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. కెఎస్.లక్ష్మణరావు వంటి మేధావులను చట్టసభల్లోకి పంపడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి బాటలో కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్ఆర్ హనుమాన్లు, నాని, శోభనాద్రి, తదితరులు పాల్గొన్నారు.

**ఆగిరిపల్లి** :కృష్ణా-గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్లు, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మిక, కర్షక, మహిళా, వివిధ ప్రజా సంఘాలు బలపర్చిన పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధ్యాన్యత ఓటును వేసి గెలిపించాలని రైతు సంఘం మండల నాయకులు చాకిరి శివనాగరాజు కోరారు. మండల కేంద్రమైన ఆగిరిపల్లితో సహా పలు గ్రామాల్లో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావు గెలుపును కాంక్షిస్తూ ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, గృహాల వద్ద గురువారం ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు షేక్ జహంగీర్ భాషా, సిఐటియు నాయకులు ముత్యాల నరేష్ పాల్గొన్నారు.

**ముదినేపల్లి** :ఉభయ కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావును మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ముదినేపల్లిలోని కోదండ రామాలయం వద్ద కెఎస్.లక్ష్మణరావు గెలుపు కోసం ప్రచార నిమిత్తం ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహంకాళీరావు, జిల్లా కమిటీ సభ్యులు చిన్నం మాధవ, సిఐటియు కలిదిండి మండల కార్యదర్శి జక్కుల మహేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే శక్తి పిడిఎఫ్ అభ్యర్థులకు మాత్రమే ఉందన్నారు. స్వలాభం కోసం కాకుండా ప్రజా సంక్షేమం కోసం పాటుపడే అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. లక్ష్మణరావు విజయం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. నేటి పాలకులు ప్రజల జీవితాలు పణంగా పెట్టి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన చట్టాలు చేస్తున్నారని విమర్శించారు. పాలకుల తప్పుడు విధానాలు ప్రశ్నించి ప్రజా సమస్యలను లేవనెత్తి పరిష్కారం కోసం కృషి చేసే లక్ష్మణరావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# దోమల ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన

వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ప్రముఖులు, వైద్య విద్యార్థులు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

వైద్య విద్యార్థులు తమ విద్యాభ్యాస కాలంలో కీటక జనిత వ్యాధులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉంటే వైద్య పట్టా పొందిన తర్వాత కీటకాలతో వచ్చే వ్యాధులపై మంచి వైద్యం చేయగలరని జిల్లా మలేరియా అధికారి పిఎస్.ప్రసాద్ సూచించారు. స్థానిక ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాల రెండో సంవత్సరం వైద్య విద్యార్థులకు గురువారం దోమల ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కువ వ్యాధులు దోమలు కుట్టడం వల్లే వస్తున్నాయన్నారు. దోమల నిర్మూలన మనందరి బాధ్యతగా భావించాలని సూచించారు. విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బొమ్మలు చూపిస్తూ అవగాహన కల్పించారు. అసిస్టెంట్ మలేరియా అధికారి దోమ జీవిత చరిత్ర గుడ్డు, లార్వా, ప్యూపా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అభిలాష్, మెడికో సోషల్ సూపర్‌వైజర్ సుర్జన్, అలెగ్జాండర్ పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలు చేయాలి

**ప్రజాశక్తి – ఏలూరు సిటీ**

కొత్త ఆవిష్కరణల ద్వారా భవిష్యత్తును రూపుదిద్దే అవకాశం ఉందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ తెలిపారు. భారత పెట్రోలియం సహజ వాయువు మంత్రిత్వ శాఖ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పెట్రోలియం ఇండస్ట్రీ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఢిల్లీలో ఈ నెల 11 నుంచి 14 వరకు జరిగే భారత ఇంధన వారోత్సవాల్లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన రంగంలో అత్యవసర సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత ఇంధన వారోత్సవాలను ఒక ప్రభావవంతమైన వేదికగా నిర్వహించడం శుభ పరిణామమన్నారు. ఇండియా ఎనర్జీ వీక్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిశ్రమల నిర్మాతలు, ఔత్సాహికులు, నిపుణులను ఏకం చేసే అతి ప్రతిష్టాత్మక గ్లోబల్ ఎనర్జీ ఈవెంట్‌గా నిలుస్తుందని ఎంపీ మహేష్‌కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. నాలుగు రోజుల డైనమిక్ వేదికలో ఉన్నత స్థాయి చర్చలు, వ్యాపార నెట్‌వర్కింగ్ వంటివి ఎనర్జీ రంగంలో సహకారాన్ని ప్రోత్సహించేందుకు వెల్లడించారు. ఇండియా ఎనర్జీ వీక్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిశ్రమల నిర్మాతలు, ఔత్సాహికులు, నిపుణులను ఏకం చేసే అతి ప్రతిష్టాత్మక గ్లోబల్ ఎనర్జీ ఈవెంట్‌గా నిలుస్తుందని ఎంపీ మహేష్‌కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. నాలుగు రోజుల డైనమిక్ వేదికలో ఉన్నత స్థాయి చర్చలు, వ్యాపార నెట్‌వర్కింగ్ వంటివి ఎనర్జీ రంగంలో సహకారాన్ని ప్రోత్సహిస్తుందని వెల్లడించారు.

## సదుపాయాలు మెరుగు పరచాలి

### హైస్కూల్‌లో జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు విజయకృష్ణ తనిఖీ

**ప్రజాశక్తి – కామవరపుకోట**

కామవరపుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సదుపాయాలు మెరుగు పరచాలని జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు డాక్టర్ వంటిపల్లి విజయకృష్ణ సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆయన గురువారం పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని వినియోగించుకుంటున్న విద్యార్థుల సంఖ్య, తదితర వివరాలు ప్రధానోపాధ్యాయులు, ఇతర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులు తనిఖీ చేశారు. సరుకు నిల్వ వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. వంటశాలకు చేరుకుని అక్కడి వసతులను, వంటకాలను పరిశీలించారు. పరిశుభ్రతను పాటించాలని సిబ్బందికి సూచించారు. వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సదుపాయాలను పరిశీలించారు. నీటి శుద్ధి యంత్రం పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. భోజన వితరణ జరిగే వరకు అక్కడే ఉండి విధానాన్ని గమనించారు. విద్యార్థులతో విడివిడిగా ముచ్చటించి పథకం అమలు తీరు, ఆహార నాణ్యత, రుచి, మెనూ అమలు, నీటి లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలపై విద్యార్థుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తే వారు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంటారని, చదువులో రాణిస్తారనే సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకుని ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని చెప్పారు. అమలులో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు విజయకృష్ణ సూచించారు. విద్యార్థులు తమకున్న ఇబ్బందులు తెలిపారని, అన్ని వివరాలతో నివేదికను జిల్లా కలెక్టర్‌కి అందిస్తామని ఆయన తెలిపారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**ప్రజాశక్తి – ముసునూరు**

పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూటికి నూరు శాతం విజయం సాధించాలని ఎంఇఒ బివిఎస్.సుబ్బారావు అన్నారు. మండలంలోని గుడిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ గతేడాది లెక్కలు, ఇంగ్లీష్, సైన్స్ సబ్జెక్టుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారన్నారు. అందుకు కారణం ఆ సబ్జెక్టుల్లో చెప్పే ఉపాధ్యాయులు లేకపోవడమేనన్నారు. ఈ ఏడాది అలా జరగకుండా అన్ని సబ్జెక్టులకు అర్హులైన ఉపాధ్యాయులను సమకూర్చాలని కోరారు. దీనికి ఎంఇఒ స్పందిస్తూ నేటి నుంచి అన్ని సబ్జెక్టులకు తప్పనిసరిగా ఉపాధ్యాయులను నియమిస్తామన్నారు. అనంతరం ఎంఇఒ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.

## భూ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలి

**ప్రజాశక్తి – ముసునూరు**

రైతు భూమి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశిష్ట ఐడిని రూపొందించినట్లు జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా అన్నారు. మండలంలోని కొర్లకుంట శివారు సింహాద్రి అప్పారావుపేట గ్రామ సచివాలయంలో రైతులతో ఆయన గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పలు పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు తన భూమి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచేందుకు గ్రామ సచివాలయ సిబ్బందికి వివరాలు తెలియపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.సూరిబాబు, రైతులు పాల్గొన్నారు.

**ఆగిరిపల్లి** :సొంత భూమి ఉన్న ప్రతి రైతు తమ సమీప రైతు సేవా కేంద్రంలో విశిష్ట సంఖ్య నమోదు చేయించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలకు అర్హులు కావాలని మండల వ్యవసాయాధికారి పల్లగాని చెన్నారావు కోరారు. 11 అంకెలు ఉండే ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య వల్ల రైతులకు పిఎం కిసాన్ యోజన, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, వ్యవసాయ పరికరాలపై రాయితీ, పంట నష్ట పరిహారం వంటి ఉపయోగాలు ఉంటాయని తెలిపారు.

## సైన్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి

**ప్రజాశక్తి – ఏలూరు అర్బన్**

స్థానిక సర్ సిఆర్.రెడ్డి మహిళా కళాశాలలో రసాయనశాస్త్రం, ఐక్యూఎసి విభాగాల ఆధ్వర్యంలో కెమిస్ట్రీ కెరీర్ అవకాశాల గురించి గురువారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజమండ్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.శాంతకుమారి మాట్లాడుతూ ముందునుంచే ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నించాలని తెలిపారు. ఆడపిల్లలు స్వాతంత్ర్యంగా ఉండాలని, చదువు పూర్తయిన తర్వాతే జీవితంలో స్థిరపడాలని సూచించారు. ప్రిన్సిపల్ జి.సరళ మాట్లాడుతూ కంప్యూటర్‌తో మాత్రమే భవిష్యత్తులేదని, సైన్స్‌కు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కళాశాల కరెస్పాండెంట్ చలసాని విశ్వనాథరావు, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ కె.ఝాన్సీలక్ష్మి, కెమిస్ట్రీ విభాగాధిపతి తులసి కోటేశ్వరిబాయి, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా భూముల రీ సర్వే

**ప్రజాశక్తి – ముదినేపల్లి**

మండలంలో ఏ ఒక్క రైతు నష్టపోకుండా పగడ్బందీగా భూముల రీ సర్వే చేస్తున్నట్లు తహశీల్దార్ సుభాని తెలిపారు. మండలంలోని చినకామనపూడిలో జరుగుతున్న రీ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సరిహద్దు పాయింట్లు, గ్రామ ట్రైజంక్షన్, ప్రభుత్వ భూములు పాయింట్లను తహశీల్దార్ తనిఖీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాటును సరిదిద్ది సక్రముగా రీ సర్వే చేస్తున్నట్లు చెప్పారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా ఆంజనేయరాజు

**ప్రజాశక్తి – కొయ్యలగూడెం**

సిపిఐను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆ పార్టీ కొయ్యలగూడెం మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు అన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో ఉన్న సిపిఐ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన సిపిఐ మండల విస్తృత స్థాయి శాఖ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య తాడిగడప ఆంజనేయరాజును కొయ్యలగూడెం మండల కార్యదర్శిగా మహాసభ జరిగే వరకు ప్రకటించారు. ఆంజనేయరాజు మాట్లాడుతూ మండలంలో అనేక భూ పోరాటాలకు, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతూ, పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

### నేరాలు – ఘోరాలు

## నాటుసారా స్థావరంపై దాడి

**చింతలపూడి** :నాటుసారా స్థావరంపై దాడి చేసిన ఎక్సైజ్ పోలీసులు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఎక్సైజ్ సిఐ పి.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పంతంగులగూడెంలో నాటుసారా స్థావరంపై గురువారం ఎక్సైజ్ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో గ్రామానికి చెందిన ఇస్లావతు తాతారావును అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి పది లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేసినట్లు అశోక్ తెలిపారు. ఈ దాడిలో చింతలపూడి ఎక్సైజ్ ఎస్ఐలు ఆర్‌విఎల్.నరసింహారావు, అబ్దుల్ ఖలీల్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

# అర్హులైన నిర్వాసితులందరికీ న్యాయం చేస్తాం

### ఆర్అండ్ఆర్ అధికారి రాములునాయక్

**ప్రజాశక్తి – వేలేరుపాడు రూరల్**

పోలవరం ప్రాజెక్టు విషయంలో అర్హులైన ప్రతి ఒక్క నిర్వాసితుడికి న్యాయం చేస్తామని ఆర్అండ్ఆర్ అధికారి రాములునాయక్ చెప్పారు. 41.15 కాంటూరు పరిధిలోకి వచ్చే నిర్వాసితులకు నష్టపరిహారంగా చెల్లించడానికి ప్రభుత్వం రూ.14 కోట్లు కేటాయించిందని తెలిపారు. మండలంలోని నాళ్లవరం పంచాయతీ కొత్తూరు గ్రామంలో ఆర్అండ్ఆర్ సమస్యలపై గురువారం గ్రామసభలకు ఐటిడిఎ పిఒ, ఆర్ అండ్ ఆర్ అధికారి పిఒ రాములు నాయక్ హాజరయ్యారు. ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత 41.15 కాంటూరు లెవల్‌కు సంబంధించి నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, కొంతమందికి ఇళ్లకు స్ట్రక్చర్ వాల్యూస్ ఎవరూ ఊహించని రీతిలో నిర్వాసితులకు వారి వారి ఖాతాలకు జమ చేశారు. ఆర్అండ్ఆర్ పరిహారం జమవ్వడంతో కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా 2022 గోదావరికి మండలం మొత్తం పూర్తిగా మునిగిపోవడం తో చుట్టుపక్కల గ్రామాలు కూడా పూర్తిగా సర్వనాశనం అయిపోయాయి. అనంతరం నిర్వాసితులు తమ సమస్యలను వివిధ రూపాల్లో ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లగా 41.15 కాంటూరు పరిధిలో 14 ప్రాధాన్య నిర్వాసిత గ్రామాలను కలిపారు. ఈ సందర్భంగా ఆర్అండ్ఆర్ అధికారి రాములు నాయక్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు విషయంలో అర్హులైన ప్రతి ఒక్క నిర్వాసితుడికి న్యాయం చేస్తామని, 2017లో ఆర్అండ్ఆర్ పరిహారం వర్తింపై ఎవరైనా చనిపోతే వారికి వారసులు ఎవరైనా ఉంటే వారు దరఖాస్తులు పెట్టుకోవాలని, అలాగే నాన్ రెసిడెన్సియ న్స్‌గా ఉన్నవారు కూడా దరఖాస్తులు పెట్టుకుంటే వారిని కూడా సమీక్షించి అర్హులో కాదో తెలియజే స్తామని తెలిపారు. 41.15 కాంటూరు పరిధిలోకి వచ్చే నిర్వాసితులకు నష్టపరి హారంగా చెల్లించడానికి ప్రభుత్వం రూ.14 కోట్లు కేటాయిం చిందని తెలిపారు. మిగులు భూముల విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే నిర్వాసితులు తనకు తెలియజేయాలని కోరారు.

# నాపై హత్యాయత్నానికి పాల్పడ్డారు

### వైసిపి మూకలపై చర్యలు తీసుకోవాలి
### దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్
### ఎస్‌పికి మొత్తం వివరించా
### విషయాన్ని సిఎం, డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకెళ్తా

**ప్రజాశక్తి – ఏలూరు స్పోర్ట్స్**

తనపై వైసిపి మూకలు హత్యాయత్నానికి పాల్పడ్డాయని దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ చెప్పారు. తనతో పాటు తన డ్రైవర్, గన్‌మెన్లపై కూడా ఇనుప రాడ్డులు పట్టుకుని హత్యాయత్నానికి పాల్పడ్డారని, దీనిపై తన డ్రైవర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడని తెలిపారు. తాను ఎస్‌పిని కలిసి జరిగిందంతా వివరించానని చెప్పారు. ఈ విషయాన్ని సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు. గురువారం ఎస్‌పిని కలిసిన అనంతరం దెందులూరు ఎంఎల్ఎ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రాత్రి వట్లూరు ప్రాంతంలో ఒక ప్రయివేట్ ఫంక్షన్ హాలులో జరుగుతున్న ఫంక్షన్‌కు తాను, గుడివాడ ఎంఎల్ఎ వెళ్లామని తెలిపారు. తాను లోపలికి వెళ్లి బయటకు వచ్చేసరికి తన కారుకు అడ్డంగా మాజీ ఎంఎల్ఎ, వైసిపి దెందులూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొఠారు అబ్బాయ్యచౌదరి కారును అడ్డంగా నిలుపుదల చేశారన్నారు. కారును ఎందుకు అడ్డంగా నిలుపుదల చేశారని అడిగితే సమాధానం ఇవ్వకపోయేటప్పటికి తాను పరుష పదజాలం వినియోగించి, కారు డ్రైవర్‌ను తిట్టడం నిజమేనన్నారు. తన కారుకు ఆయన కారును అడ్డుపెట్టడం హక్కుల ఉల్లంఘన అన్నారు. దీనిపై అడిగిన తనపై, తన డ్రైవర్‌పై, గన్‌మెన్‌లపై దాదాపు 25 మంది వైసిపి కార్యకర్తలు ఇనుపరాడ్డులతో మూకుమ్మడి దాడికి ప్రయత్నించారన్నారు. ఇదే విషయాన్ని గురువారం ఉదయం ఎస్‌పికి వివరించానని చెప్పారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. సమావేశంలో ఆయనతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**పోలీసులకు చింతమనేని డ్రైవర్ ఫిర్యాదు**

మూడో పట్టణ పోలీసులకు చింతమనేని కారు డ్రైవరు సుధీర్ ఫిర్యాదు చేశారు. బుధవారం రాత్రి తాను కారు పక్కకు తీయమంటే అబ్బాయ్యచౌదరి, అతని అనుచరులు తీయకుండా తనను కులం పేరుతో దూషించారని, అంతటితో ఆగకుండా కారుపై దాడి చేశారని సుధీర్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. అంతేకాకుండా విషయాన్ని తెలుసుకుని తన వద్దకు వచ్చిన తమ యజమాని చింతమనేని ప్రభాకర్‌పై, ఆయన గన్‌మెన్లపై కూడా అబ్బాయ్యచౌదరి అనుచరులు అందుబాటులో ఉన్న రాడ్లను తీసుకుని హత్యాయత్నానికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

### మంత్రి పార్థసారథి

**ప్రజాశక్తి – చాట్రాయి**

కార్యకర్తలందరికీ అండగా ఉంటానని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మండలంలోని బూరుగుగూడెంలో వైసిపి నుంచి టిడిపిలోకి చేరిన 200 మందిని మంత్రి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటానని, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

## రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి

**ప్రజాశక్తి – నూజివీడు టౌన్**

పట్టణంలోని ప్రాంతీయ రవాణా శాఖ వారు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను లారీ ఓనర్స్ అసోసియేషన్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ రవాణా శాఖాధికారి జి.నాగమురళి మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలను నడపొద్దన్నారు. ఈ కార్యక్రమంలో నూజవీడు లారీ ఓనర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లికార్జునరావు, లారీ ఓనర్లు, డ్రైవర్లు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, మాక్సీ క్యాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాశక్తి – చింతలపూడి**

చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల కామర్స్ విభాగంలో అతిథి అధ్యాపకులుగా పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. మాస్టర్ డిగ్రీలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని, నెట్, స్లెట్, ఎం.ఫిల్, పిహెచ్‌డి కంప్యూటర్ పరిజ్ఞానం కలవారికి ప్రాధాన్యత ఉంటుందని, ఈ నెల 17వ తేదీ లోపు దరఖాస్తుతో పాటు అర్హతల జిరాక్స్ కాపీలతో కళాశాల కార్యాలయం లేక gdcchintalapudi.jkc.@gmail.com మెయిల్ ద్వారా అందించాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులకు 19వ తేదీన మౌఖిక పరీక్ష నిర్వహిస్తామని, ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరవ్వాలని తెలిపారు.

## 'రాజశేఖరం విజయానికి కృషి చేయాలి'

**ప్రజాశక్తి – టి.నరసాపురం**

ఉభయ గోదావరి జిల్లాల ఎంఎల్‌సి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించడానికి కూటమి నాయకులందరూ కృషి చేయాలని రాష్ట్ర ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు తెలిపారు. స్థానిక విజయలక్ష్మి థియేటర్‌లో గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల ప్రణాళిక సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

**కొయ్యలగూడెం** :పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించాలని కోరుతూ మండలంలోని సీతంపేట, నరసన్నపాలెం, రామాంజుపురం, వేదాంతపురం గ్రామాల్లో ఎన్నికల పరిశీలకుడు పుచ్చ విజయ్‌కుమార్, నియోజవర్గ పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, ఎఎంసి మాజీ ఛైర్మన్ పారేపల్లి రామారావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని సచివాలయం, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కొయ్యలగూడెం మండలాధ్యక్షులు పారేపల్లి నరేష్, జనసేన పార్టీ అధ్యక్షులు తోట రవి, జిల్లా మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, ఆకుల అరుణ, నాయకులు పరిమి రాంబాబు, అప్పన ప్రసాద్, కొనే శ్రీను, రామచంద్రం, యరమాళ్ల రాజు, అల్లం సత్తిరాజు, వామిసెట్టి మధు, పారేపల్లి పవన్, అరేటి యేసు తదితరులు పాల్గొన్నారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గాల ఎంఎల్‌సి అభ్యర్థిగా కూటమి తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించాలని టిడిపి మహిళా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి కోరారు.

# కక్ష సాధింపు చర్యలు మానుకోండి

### దెందులూరు మాజీ ఎంఎల్ఎ అబ్బయ్యచౌదరి

**ప్రజాశక్తి – దెందులూరు**

కూటమి ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలవుతున్న కక్ష సాధింపు చర్యలు ఆపడం లేదని, అలాంటి చర్యలు మానుకోవాలని దెందులూరు మాజీ ఎంఎల్ఎ, వైసిపి దెందులూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. కొండలరావుపాలెంలోని తన నివాసంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంఎల్ఎగా ఉన్న వ్యక్తి ఇలా ప్రవర్తిస్తాడని తాను మొదటిసారి చూడటమన్నారు. తాగిన మైకంలో చింతమనేని కర్రతో మా కార్యకర్తలను కొట్టారన్నారు. ఇలాంటి వ్యక్తుల ప్రవర్తనను చట్టం కూడా వెనకేసుకురావాల్సిన పని లేదన్నారు. తొమ్మిది నెలలుగా ఈ నియోజకవర్గంలో సాధించింది ఏమిటో తెలపాలన్నారు. ఎవరికీ కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదు మనం మంచి చేశామన్నారు.

# రగులుతున్న దెందులూరు

**దెందులూరు** :దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ కారుకు మాజీ ఎంఎల్ఎ అబ్బయ్య చౌదరి కారు అడ్డుగా పెట్టారన్న అంశం ఇప్పుడు నియోజకవర్గంలో నివురు గప్పిన నిప్పుల మారింది. అధికార, విపక్ష నాయకులు, కార్యకర్తల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎంఎల్ఎ డ్రైవర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎంఎల్ఎ ప్రభాకర్ ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. ఇటు అబ్బయ్యచౌదరి కొండలరావుపాలెంలోని తన ఇంటి వద్ద మీడియా సమావేశం నిర్వహించి తాము దేనికీ బెదిరేది లేదని స్పష్టం చేశారు. బుధవారం రాత్రి వట్లూరులోని సీతారామపురంలోని ఒక కళ్యాణ మండపంలో పెళ్లి వేడుక వద్ద జరిగిన సంఘటన తర్వాత తెల్లవారుజామున మూడు గంటల వరకు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇదే సమయంలో అబ్బయ్యచౌదరికి చెందిన ఏలూరు కార్యాలయం, కొండలరావుపాలెం వద్ద ఉన్న ఆయన ఇంటి వద్దకు వైసిపి కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. రాత్రి మూడు గంటల వరకు అక్కడ కార్యకర్తలతో మంతనాలు జరిగాయి. అయితే కూటమి నాయకులు, కార్యకర్తలు ఎలాంటి ఆవేశాలకు పోవద్దని ఎంఎల్ఎ ప్రభాకర్ పిలుపు ఇవ్వడంతో కార్యకర్తలు మౌనంగా ఉన్నట్టు తెలుస్తోంది.

# పోషణ్ బి పఠాన్ బిపై శిక్షణ

**ప్రజాశక్తి – భీమడోలు**

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు, అధునీకరించిన సేవల పట్ల అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న పోషన్ బి, పఠాన్ బి శిక్షణా తరగతుల సేవలను కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ భీమడోలు ప్రాజెక్ట్ ఇన్‌ఛార్జి సిడిపిఒ షెహనాజ్ బేగం, పూళ్ల సెక్టార్ పర్యవేక్షకులు నూర్జహాన్ బేగం కోరారు. భీమడోలు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మండలానికి చెందిన 64 మంది అంగన్వాడీ కార్యకర్తలకు గుండుగొలను, భీమడోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల వేదికగా మూడు రోజులపాటు కొనసాగే శిక్షణా తరగతులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్లుగా షహనాజ్ బేగం, నూర్జహాన్ బేగం వ్యవహరించారు. భీమడోలు వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న నూర్జహాన్ బేగం మాట్లాడుతూ శిక్షణా తరగతుల్లో అంగన్వాడీ కార్యకర్తలకు ప్రారంభ ప్రేరణ, ప్రారంభ బాల్య సంరక్షణ విద్య, పాఠ్యాంశాల బోధనా విధానాలు, కార్యకర్తలకు సదరు అంశాల పట్ల అవగాహన కల్పించడం, సామర్థ్యాలను అభివృద్ధి చేయడం, సంఖ్యాశాస్త్రం ఇతర అంశాల గురించి వివరించడం, అమలు కానున్న పోక్షణ్ -2, చిన్నారుల ఆహార పద్ధతులు, పోషకాహార విలువల పట్ల అవగాహన కల్పించడం వంటి అంశాలు ఉంటాయన్నారు. గురువారం ప్రారంభమైన శిక్షణా తరగతుల్లో కార్యకర్తలకు తొమ్మిది సెక్షన్లలో వివిధ అంశాల పట్ల అవగాహన కల్పించినట్లు తెలిపారు. మండలానికి చెందిన పలువురు అధికారులు కొనసాగుతున్న శిక్షణా తరగతులను పరిశీలించి తగు సూచనలు చేశారు.

**జీలుగుమిల్లి** : అంగన్వాడీ వర్కర్ల సామర్థ్యాన్ని పెంపొందించడానికి పోషణ్ బి పఠాన్ బి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ్ బి పఠాన్ బి శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీల్లో పోషణపై దృష్టితో పాటు అంగన్వాడీ వర్కర్లకు నాణ్యమైన విద్య ప్రమాణాలను, సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. అంగన్వాడీ కామయ్యపాలెం సెక్టార్ సూపర్‌వైజర్ వెంకాయమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు యు.నాగమణి, అరుణంబ, వరలక్ష్మి, సరళ, తదితరులు పాల్గొన్నారు.

**కలిదిండి** : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ బి, పఠన్‌బి పై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.కరుణాకుమారి, సిహెచ్.ప్రసన్న, మండల పరిధిలోని 75 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

### మంత్రి నిమ్మల రామానాయుడుకు టిడిపి మండలాధ్యక్షుడి వినతి

**ప్రజాశక్తి – వేలేరుపాడు రూరల్**

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా న్యాయం చేయాలని టిడిపి మండలాధ్యక్షులు అమరవరపు అశోక్ కోరుతూ రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడును విజయవాడ క్యాంపు కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అమరవరపు అశోక్ నిర్వాసితుల సమస్యలను మంత్రికి వివరించారు. నిర్వాసితుల బాధలను అర్థం చేసుకుని కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా మండలాన్ని యూనిట్‌గా తీసుకుని ప్రతి ఒక్క నిర్వాసితుడికి న్యాయం చేయాలని, 18 ఏళ్లు నిండిన యువతకు ఆర్అండ్ఆర్ పరిహారం వర్తింపజేయాలని, మిగులు భూములను కూడా పరిగణలోకి తీసుకుని నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయాలని, అందరికీ ఆర్ అండ్ ఆర్ పరిహారం వర్తింపజేసిన తర్వాతే పునరావాస కాలనీలకు తరలించాలని కోరారు. నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందిస్తూ రాష్ట్ర ప్రయోజనాల కోసం నిర్వాసితులు సర్వం త్యాగం చేస్తున్నారని, వారి త్యాగం మరువలేనిదన్నారను. నిర్వాసితులకు వైసిపి ప్రభుత్వం హయాంలో మోసమే జరిగిందని, ఈ విషయంపై సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి కూటమి ప్రభుత్వం తరపున ప్రతి నిర్వాసితుడికి పూర్తి న్యాయం చేస్తామని, ఎవరూ అధైర్య పడవద్దని చెప్పారు. నిర్వాసితుల సమస్యలపై మంత్రిని కలిసిన వారిలో జాగర్లమూడి శ్రీకాంత్, వాసిరెడ్డి జగన్, చందా కనకారావు, కోటిపల్లి ముత్యాలరావు ఉన్నారు.

# సత్యనారాయణ, శ్రీశైలమల్లికార్జునుడుల ఉద్యమ స్ఫూర్తి ఆదర్శం

### వర్ధంతి కార్యక్రమంలో వక్తలు

**ప్రజాశక్తి – ఏలూరు అర్బన్**

జిల్లాలో ఆర్‌టిసిలో కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడి ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ అభివృద్ధికి, సిపిఐ నిర్మాణానికి కృషి చేసిన మహనీయులు మద్రాపు సత్యనారాయణ, వంకినేని శ్రీశైలమల్లికార్జునుడుల ఉద్యమ స్ఫూర్తిని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఏలూరు కొత్తపేట ఫ్రెండ్స్ సర్కిల్ సెంటర్‌లో గురువారం ఉదయం మద్రాపు సత్యనారాయణ, వంకినేని మల్లికార్జునుడుల వర్ధంతి కార్యక్రమాన్ని ఎఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే అధ్యక్షత వహించారు. మద్రాపు స్మారక స్థూపానికి బండి వెంకటేశ్వరరావు పూలదండ వేసి నివాళులర్పించారు. మద్రాపు చిత్రపటానికి ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ రీజనల్ ఛైర్మన్ రాఘవులు, మద్రాపు తనయుడు జగదీశ్వరరావు పూలమాలలు వేయగా వంకినేని చిత్రపటానికి ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ రీజనల్ కార్యదర్శి బి.రాంబాబు పూలమాలవేసి , శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్, ఎఐటియుసి, సిపిఐ నిర్మాణానికి, అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మద్రాపు, వంకినేని ఆశయాలను ప్రతి కార్యకర్త స్ఫూర్తిగా తీసుకుని పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఎంప్లాయీస్ ఏలూరు డిపో గౌరవ అధ్యక్షులు వై.శ్రీనివాస్, ఎంప్లాయీస్ యూనియన్ మాజీ నాయకులు ఎస్.సంజీవరావు, ఎఐటియుసి నాయకులు కడుపు కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం**

**D.O.P. No. 267/2024**

*Between:*

Kokkirapati Navatha, W/o. Marri Joseph Kumar, D/o. late Kokkirapati Vijay Babu, Hindu, aged 26 years, House wife, R/o. D.No. 20-416, Pragathi Convent Street, Yerrakonda, Dowlaiswaram Village, Rajahmundry Rural, East Godavari District. ***...Petitioner***

AND

Marri Joseph Kumar, S/o. Nagayya, Christian, aged 26 years, Private Employee cum Business, R/o. D.No. 3-110, Vunguturu Village, Vunguturu Mandal, West Godavari District. ***...Respondent***

పై నంబరు D.O.P. 267/2024 లో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 07-3-2025వ సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 13-2-2025 **పి.దోసాలరాజు** అడ్వకేట్, రాజమండ్రి

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ప్రజాశక్తి – ఏలూరు**

నార్త్ ఏలూరు సెక్షన్ పరిధిలో ఉన్న 33/11 కెవి, అశోక్‌నగర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11 కెవి అశోక్ నగర్ ఫీడర్‌కు చెట్ల కొమ్మలు తొలగించడం, లైన్లకు మరమ్మతులు చేయనున నేపథ్యంలో ఈ నెల 14వ తేదీ శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ ఏలూరు కెఎం.అంబేద్కర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆ సమయంలో అశోక్ నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న అశోక్‌నగర్, పత్తేబాద, మంచినీళ్ల తోట, చైత్ర హాస్పిటల్ రోడ్డు, మోతేవారితోట ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

**CHANGE OF NAME**

I, **YEEDA SURESH BABU** S/o. Yeeda Aseervadah, D.No. 4-84, Saripalli, Narasapuram Mandal, W.G.Dt, A.P. I have changed my name from **YEEDU SURESH BABU** (Old name) to **YEEDA SURESH BABU** (New name) hence forth I am being called **YEEDA SURESH BABU** S/o. Yeeda Aseervadah, for all purposes.

**CHANGE OF NAME**

I, **P. CHANDRA SEKHAR RAO,** (old name) S/o Padmanabha Rao, resident of D.No: 24-80, Koneru peta, Nuzvid-521201 Ap.

I have change my name as **PUTTA CHANDRA SEKHARA RAO** (new Name), S/o Padmanabha Rao, hereafter my name is know as **PUTTA CHANDRA SEKHARA RAO,** S/o Padmanabha Rao.

**దస్తావేజు పోయినది**

నా సోదరుడు దివంగత న్యాయవాది బొంతు రాజేంద్రప్రసాద్, తండ్రి: సుబ్రహ్మణ్యం, నరసాపురం పట్టణమునకు చెందిన ఖాళీ నివేశ్వస్థలం ఒరిజినల్ **దస్తావేజు** నెం. **356/1998** తేది.13-12-1998, SRO నరసాపురం, మోటారు సైకిల్ నుండి పాలకొల్లు పట్టణం, లాకుడౌన్ జిరాక్స్‌నకు వెళ్ళు సమయంలో ది. 06-01-2025 న పడిపోయినవి. సదరు ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు అందజేయగలరని జనులను కోరి ప్రార్థించుచున్నాను.

**బొంతు నాగభూషణరావు (గాంధీ)**
**బొంతు ప్రతిభ**
అడ్వకేట్స్
షుగర్ కాలనీ
పాలకొల్లు - 534 260
ఫోన్: 226656
సెల్ నెం: 98495 92095

**మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో**

**O.S.No. 125/2014**

**బిట్విన్:**
తిరుమాని తాతయ్య ...వాది
మరియు
సంగాని రాజారావు మరియు ఇతరులు ...ప్రతివాదులు

పై నెంబరు దావాలో వాది అయిన తిరుమాని తాతయ్య 4వ ప్రతివాది అయిన ఆంద్రాజు రత్నకుమారి అను మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ అందుకోకుండా కాలయాపన చేయుచున్నందున, ఆ విషయమై కోర్టులో పిటీషను దాఖలు చేసినందున ఇందు విషయమై మీకు ఆక్షేపణలున్న యెడల **ది. 20-02-2025 సం.రం. తేదీన ఉదయం 10-00 గంటలకు** వ్యక్తిగతంగా గాని, వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హజరై కోర్టు వారితో మనవి చేసుకోవలసినది. లేని యెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని యీ ప్రకటన ద్వారా తెలియచేయుటమైనది.

శ్రీ **D. మోహన్ మూర్తి,** M.A.,LL.B.,
శ్రీ **V. కుమార స్వామి,** M.A.,B.L.,
వాది తరుపు న్యాయవాదులు
పాలకొల్లు, సెల్: 92905 64185

4వ ప్రతివాది అడ్రస్సు:
**ఆంద్రాజు రత్నకుమారి,**
W/o. సత్యనారాయణ
డోర్.నెం. 2-130/2,
కలవపూడి, కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా.

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జుడిషియల్ 1st క్లాస్ మేజిస్ట్రేటు వారి పాలకొల్లు కోర్టులో**

**O.S.No. 34/2021**

***Between:***
గెద్దాడ మురళీ మోహన్ ...వాది
మరియు
పెచ్చెటి కాంతం అనే వెంకటలక్ష్మి మరియు ఇరువురు ...ప్రతివాదులు

**3వ ప్రతివాది :**
పెచ్చెటి దుర్గారావు, S/o. వెంకటేశ్వర్లు (Late), D.No. 2-48(2), గుబాలగుంట, కొత్తపేట, H/o దిగమర్రు, పాలకొల్లు మండలం, ప॥గో॥ జిల్లా, PJCJC.

పై నెంబరు గ్రంథంలో 3వ ప్రతివాది శ్రీ కోర్టు వారి ఆదేశానుసారం కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా అనేక పర్యాయాలు సమన్లు జారీ చేసిన ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొనకుండా వుంటున్నందున శ్రీ కోర్టు వారు ఆదేశానుసారం ఈ పత్రిక ద్వారా 3వ ప్రతివాదికి సమన్లు జారీ ఉత్తర్వులు యిచ్చియున్నారు. కావున 3వ ప్రతివాది **ది.24-02-2025 సం.రం. తేదీన ఉదయం 10-30 గంటలకు** శ్రీ కోర్టు వారి ఎదుట వ్యక్తిగతముగా కాని, లేదా న్యాయవాది ద్వారా గాని హజరై పై గ్రంథం నందు మీ ఆక్షేపణలు తెలియ పర్చుకోనవలెను. లేని ఎడల సదరు గ్రంథం మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

**బొంతు నాగభూషణరావు (గాంధీ)** బి.యస్.సి.,బి.యల్.
**బొంతు ప్రతిభ,** బి.ఎ.,యల్.యల్.బి.,
పాలకొల్లు అడ్వకేట్స్
ది.12-02-2025 పాలకొల్లు - 534 260
ఫోన్: 226656 సెల్: 98495 92095